# సిలికానాంధ్ర

తెలుగు సాహితీ సాంస్కృతిక సంప్రదాయ స్ఫూర్తి

# తెలుగు పదనిధి

బాల్యంలో తల్లి పద లాలిత్యమైన జోలపాటలు పాడితే, తండ్రి ఒడిలో కూర్చోబెట్టుకొని ఓనమాలుతో అక్షరాభ్యాసం చేయిస్తే, బళ్లో పంతులు 'అ అంటే అమ్మ' అని తెలుగుభాషలోని తీయదనాన్ని నేర్పుతారు. రెండువేల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన తెలుగుభాష, ఆంధ్రమహాభారతంతో సలక్షణాలని అలంకరించుకొని, శ్రీమహాభాగవతంలో సొగసులద్దుకొని అంచెలంచెలుగా పెంపొందింది. కావ్య, ప్రబంధ రచనలతో శోభిల్లి, శతకములు, వచనకవిత్వం, నాటకములు, కథ, నవలలు మొదలైన ప్రక్రియలతో ఆధునికతను దిద్దుకుంది. అందమైన ఛందస్సు, అలంకారాలు, సంధులు, సమాసాలు, కాలానుగుణమైన సామెతలు, జాతీయాలు, ప్రాంతానుగుణమైన యాసలు మొదలైన కొత్త నుడికారాలను పోగుచేసుకుంది.

ఇంతటి ఘనచరిత్ర కలిగిన తెలుగుభాషను జాగ్రత్తగా భద్రపరిచి, భావితరాలకు అందించడం మనందరి బాధ్యత. ఇటీవల భారతప్రభుత్వంచే 'ప్రాచీనభాష' గా గుర్తింపు పొందిన తెలుగుభాషకు 'ప్రపంచభాష' హోదాను కల్పించడానికి సిలికానాంధ్ర **'తెలుగుపదనిధి'** పేరిట ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. తెలుగుసాహిత్యంలో మరియు వాడుకలో చోటుచేసుకున్న ప్రతిపదాన్ని **'తెలుగుపదనిధి'** లో పొందుపరచటం జరుగుతుంది. ఆ పదానికి ఉచ్చారణ, సమానార్థాలు, పర్యాయపదాలు, వ్యతిరేకపదాలు, వాక్యనిర్మాణం, వ్యుత్పత్తి, భూత, భవిష్యత్తు, వర్తమానకాలాల్లో ప్రయోగాలు, స్త్రీలింగ, పుంలింగ, నపుంసక లింగాల వాడుకలో తేడాలు, వేర్వేరు మాండలికాల్లో రూపాంతరాలు మొదలుగా గల ఎన్నో వివరాలు క్రోడీకరింపబడుతాయి. సులభంగా అర్థం చేసుకోటానికి అవసరమైన చోట శబ్దము, బొమ్మ మరియు కదిలే చిత్రము కూడా జోడింపబడుతాయి.

అంతర్జాలము మరియు కంప్యూటర్ పరిజ్ఞానంతో యూనికోడ్‌లో రూపు దిద్దుకోబడుతున్న **'తెలుగుపదనిధి'** వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. పురాణాలు, పురాతన పుస్తకాలు మొదలుకొని తెలుగు సాహిత్యం అంతర్జాలంలో లభ్యమవుతుంది. అర్థం చెదరకుండా అనువాదం చేయడం సులభతరమవుతుంది. తెలుగు సాహిత్యంలో పరిశోధనలు చేయటానికి ప్రామాణికమైన సమాచారాన్ని అందిస్తుంది. భాషాపుష్టి కలిగిన **'తెలుగుపదనిధి'** పునాదిగా మరెన్నో ఆచరణలు, ఉపకరణాలు వాడుకలోకి వస్తాయి. ఉదాహరణకు తెలుగును పరిపాలనాభాషగా ఉపయోగించడం, రైతులు తమ పంటలకు అంగట్లో పలుకుతున్న ధరను సెల్‌ఫోన్ ద్వారా తెలుసుకోవడం, బహుళ జాతీయ సంస్థలు తమ సాఫ్ట్‌వేర్లను తెలుగుభాషలో అందజేయడం, మాట్లాడే మాటలను అర్థంచేసుకొని అడిగే ప్రశ్నలకు సరైన జవాబుల్విడం (రైల్వే విచారణ మొదలైనవి). పైగా, వీటన్నిటినీ అమలుజేయడానికి యువతకు మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి.

'వ్యక్తికి బహువచనం శక్తి' అన్నాడు మహాకవి 'శ్రీశ్రీ'. బొట్టు బొట్టు కలిస్తే మహాసముద్రం అవుతుంది. పదం పదం కూరిస్తేనే **'తెలుగుపదనిధి'** రూపుదిద్దుకుంటుంది. సిలికానాంధ్ర చేపట్టిన ఈ **'తెలుగుభాష సాంకేతికోద్యమం'** లో భాగస్వాములుగా చేరండి. **ఒక్క పదమునకు ఒక్క డాలర్** చొప్పున వీలైనన్ని పదాలను **'తెలుగుపదనిధి'** కి చేర్చండి. చేతనైనంత విరాళం ఇవ్వండి. తెలుగుభాషపై మీకున్న ప్రేమను చాటుకోండి. ఈ బృహత్కార్యానికి సహకరించండి !

**http://telugupadanidhi.siliconandhra.org**

పొలము పుస్తకము అత్తయ్య పండుగ దేవాలయం కలము కలము నాన్న గ్రంథాలయము అమ్మ మామయ్య విద్యాలయం

మాసము దీపం పల్లెటూరు అక్క తాతయ్య మామయ్య నాన్న పుస్తకము పొలము అత్తయ్య చైత్రము

పట్టణం నాన్నమ్మ పెదనాన్న వదిన గ్రంథాలయము కలము దేవాలయం పండుగ కలము ఆకాశము అమ్మ ద్విచక్ర వాహనము